'ప్రైవేట్'కు పోతే ప్రాణం పోయింది

- జ్వరంతో ములుగు ప్రైవేట్ దవాఖానలకు వెళ్లిన మహిళ
- రెండు రోజులు చికిత్స అందించిన వైద్యులు
- పరిస్థితి విషమించడంతో వరంగల్‌కు రెఫర్
- అక్కడ చికిత్స పొందుతూ మృతి

నునావత్ సరిత
అలియాస్ వినోద (ఫైల్)

ములుగు, మార్చి 15 (నమస్తేతెలంగాణ) : విష జ్వరంతో బాధపడుతున్న ఓ మహిళ మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ దవాఖానలకు వెళ్లి ప్రాణం కోల్పోయింది. వివరాలిలా ఉన్నాయి.. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి చెందిన నూనావత్ సరిత అలియాస్ వినోద(40) అనారోగ్యంతో ములుగులోని రెండు ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం పొందింది. ముందుగా మల్టీస్పెషాలిటీ పేరుతో పెట్టిన ఓ ప్రైవేట్ దవాఖానలో చూపించుకోగా అక్కడి వైద్యుడు రెండు రోజులకు మందులు రాయగా వాడింది. అయినా జ్వరం తగ్గకపోవడంతో పక్కనే ఉన్న మరో పేరొందిన ప్రైవేట్ వైద్యశాలకు వచ్చింది. వైద్యుడు పరీక్షలు నిర్వహించి తెల్ల రక్తకణాలు తగ్గాయని, రెండు రోజులు చికిత్స పొందితే అంతా సెట్ అవుతుందని చెప్పాడు. రోజుకు వేలాది రూపాయలతో వైద్యం అందించాడు. చివరికి పరిస్థితి చేయిదాటి మహిళ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ కార్పొరేట్ దవాఖానకు రెఫర్ చేశాడు. లక్షల రూపాయలు ఖర్చు చేయలేని సరిత కుటుంబ సభ్యులు వారికి తెలిసిన మరో ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు సరిత ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, ప్రాణం నిలబెట్టడంలో గ్యారంటీ ఇవ్వలేమని చెప్పారు. చికిత్స అందిస్తుండగా గురువారం సాయంత్రం మృతి చెందింది. బంధువులు మృతదేహాన్ని ములుగులో వైద్యం చేసిన రెండు ప్రైవేట్ దవాఖానల ఎదుట ఉంచి ధర్నా చేస్తారని తెలుసుకున్న సదరు దవాఖాన వైద్యులు బేరసారాలు ఆడి మధ్యవర్తులతో రాజీ కుదుర్చుకున్నట్లు తెలిసింది.

పట్టింపులేని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

కొంత కాలంగా ములుగు జిల్లాలోని పలు గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డీఎంహెచ్‌వో సైతం గ్రామాల వారీగా విషజ్వరాల బారిన పడిన ప్రజల వివరాలను తెలుసుకొని అక్కడి వైద్యులు, సిబ్బందితో వైద్యం అందించే చర్యలు చేపట్టకపోవడం వల్లే ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయించి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని బాధిత కుంటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిత్యం సభలు, సమావేశాలు పెట్టుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలివేస్తున్నారని, దీంతో సర్కారు వైద్యం ప్రజలకు దూరమవుతున్నదని చెప్పడానికి సరిత మృతే ఉదాహరణగా చెప్పవచ్చు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

మంగపేట, మార్చి 15 : దవాఖానకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ములుగు అదనపు కలెక్టర్ పీ శ్రీజ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగపేట పీహెచ్‌సీని ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. ప్రసవాల గదిని పరిశీలించి ప్రతి నెలా ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకున్నారు. వ్యాధి నిరోధక టీకాల రిఫ్రిజిరేటర్ మిషన్, చిన్నారులకు ఇచ్చే వ్యాక్సిన్లు, పోలియో చుక్కలు వేసిన వివరాలను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అత్యవసర మందులు నిల్వలు చేసు కోవాలని, ఫార్మసీ స్టోర్, స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఆరోగ్య మహిళ ప్రోగ్రాం నిర్వహిం చే విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం కమలాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను సందర్శించారు. ఇక్కడ అందిస్తున్న వైద్య సేవలను మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్, అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు.

వనదేవతలకు మొక్కులు

సమ్మక్క దేవత గద్దెను దర్శించుకుంటున్న భక్తులు

తాడ్వాయి, మార్చి15 : మహాజాతర ముగిసినప్పటికీ మేడారం సమ్మక్క, సారలమ్మను దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి తలనీలాలు సమర్పించి గద్దెల వద్ద కు చేరుకున్నారు. తల్లులకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం సమర్పించి పూజలు చేశారు. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING
★మీ బిల్డింగ్‌లోని బాత్‌రూమ్స్ మరియు స్లాబ్, సైడ్ గోడ, రూఫ్, ఓపెన్ టెర్రస్ వర్ష కాలపు లీకేజీలను అత్యాధునిక కెమికల్స్, ఇంజక్షన్ గ్రౌట్ టెక్నాలజీల ద్వారా 100% గ్యారంటీతో చేయబడును. సెల్: 7032375423.
NTW-00

WANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్
★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి. సంప్ర: 9394326111, 7981174745.
NTW-323025

CHANGE OF NAME
★I, **PRASHANTH BODDU** (Old Name), R/o. H.No. 2-10-648, Teacher's Colony, Phase-1, Waddepally, Hanamkonda Dist., T.S., have changed my name as **BODDU PRASHANT KUMAR** (New name).
NTW-00

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వేసవిలో తాగునీటి ఎద్దడి ఉండొద్దు

- సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి
- లేకుంటే చర్యలు తప్పవు
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ : అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

మంగపేట : పోషణ మాసం కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

భూపాలపల్లి రూరల్, మార్చి 15 : వేసవిలో తాగునీటి ఎద్దడి ఉండొద్దని, ఒకవేళ సమస్య ఉత్పన్నమైతే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని భూపాలల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఏవైనా సమస్యలు వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. పైపులైన్ లీకేజీల మరమ్మతులు, నూతన పైపులైన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 3.91 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామాల్లో నీటి సమస్య ఏర్పడితే సంబంధిత ఎంపీడీవో పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నివేదికలు అందజేయడంలో నిర్లక్ష్యం వహించిన మల్హార్ ఎంపీడీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి తాగునీటిపై నివేదికలు అందజేయాలని, తప్పుడు సమాచారం ఇస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల్లో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, సీపీవో సామ్యూల్, డీపీవో నారాయణరావు, అధికారులు పాల్గొన్నారు.

తాగు నీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి: ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

మంగపేట : వేసవిని దృష్టిలో ఉంచుకొని మూడు నెలల పాటు గ్రామాల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్ సరఫరాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగపేట రైతు వేదికలో శుక్రవారం ఆమె అదనపు కలెక్టర్ పీ శ్రీజతో కలిసి తాగు నీరు, విద్యుత్ సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ, ట్రాన్స్‌కో విభాగాల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పైప్‌లైన్లు, ట్యాంకుల వద్ద లీకేజీలు ఉంటే సత్వరమే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. అవసరం ఉన్నచోట హ్యాండ్ పంపులు, బోర్ వెల్ ద్వారా నీటిని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ హాజరయ్యారు. బాలింతలు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పది మంది గర్భిణులకు సీమంతం చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ శ్రీనివాస్, ఎస్‌ఈ మల్లేశ్, ఈఈ మాణిక్యరావు, మండల ప్రత్యేక అధికారి తుల రవి, డీడబ్ల్యూవో స్వర్ణలత, ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహసీల్దార్ వీరస్వామి, ఏవో చేరాలు, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, నాయబ్ తహసీల్దార్ మలేశ్వర్‌రావు, ఎంపీవో మమత, సీడీపీవో హేమలత, సూపర్‌వైజర్లు చంద్రకళ, ఇమ్మాన్యుయేల్, కమల, కల్పన, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తా

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు
- తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు శంకుస్థాపన

టేకుమట్ల : ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

టేకుమట్ల, మార్చి 15 : పదవిలో ఉన్నా, లేకున్నా ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ. 3 కోట్లతో నిర్మించనున్న ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంపస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికలప్పుడు చేయాలని, మిగతా సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలన్నారు. టేకుమట్ల నుంచి అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి మీదుగా చిట్యాల మండలం నవాబుపేట వరకు డబుల్ రోడ్డు నిర్మించి తీరుతానన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యేతో కలిసి గర్మిళ్లపల్లి- ఓడెడ్, బూర్నపల్లి-కిష్టంపేట గ్రామాల మధ్యలోని మానేరు వాగుపై వంతెనలు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతులకు రూ. 5 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, డీఈ రవీందర్, ఏఈ రాజయ్య, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, కృష్ణారెడ్డి, కత్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

మొగుళ్లపల్లి : వేసవి కాలంలో మండల ప్రజలకు తాగు, సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యారసుజాతా సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించి మండల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జడ్పీటీసీ సదయ్య, సొసైటీ చైర్మన్ నర్సింగరావు, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో జయశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు అందజేస్తున్న జీఎం శ్రీనివాస్ రావు

సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి

భూపాలపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్‌రావు

భూపాలపల్లి రూరల్, మార్చి 15 : వ్యసనాలకు దూరంగా ఉంటూ సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో సంస్థలో నూతనంగా చేరిన 13 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థలో చేరిన మొదటి రోజే నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. సంస్థలో యువశక్తి పెరుగుతున్నదని, అంకితభావంతో పనిచేసి రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం బండి వెంకటయ్య, ఏరియా ఇంజినీర్ రామకృష్ణ, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, డీజీఎం రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

జడ్పీ సీఈవో విజయలక్ష్మి

అవగాహన కల్పిస్తున్న జడ్పీ సీఈవో విజయలక్ష్మి

చిట్యాల, మార్చి 15 : ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థినులతో రంగోలి కార్యక్రమాన్ని చేపట్టి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఎంఈవో రఘుపతి, వెలుగు ప్రిన్సిపాల్ భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంతో పాటు చల్లగరిగ, నైన్‌పాక గ్రామాల్లో జడ్పీ సీఈవో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువైద్యాధికారిణి డాక్టర్ మహతి, ఎంపీడీవో రామయ్య, ఎంపీవో రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి అందజేస్తున్న జన విజ్ఞాన వేదిక బాధ్యులు

చెకుముకి పోటీల్లో కాటారం కళాశాలకు ప్రథమ స్థానం

కాటారం, మార్చి 15 : జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యేటా నిర్వహించే చెకుముకి సైన్స్ పోటీల్లో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ అప్‌డేట్ రెసిడెన్షియల్ కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు శుక్రవారం కళాశాల ఆవరణలో రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించగా ప్రిన్సిపాల్ జేకే బుచ్చయ్య, డాక్టర్ ఎం రాములు, ప్రొఫెసర్ ఉమామహేశ్వర్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, చెకుముకి జిల్లా కన్వీనర్ సాంబయ్య, రాజు, ఆర్థిక కార్యదర్శి కుమార్ హాజరయ్యారు.

విద్యాభివృద్ధిపై సమావేశం ఏర్పాటు చేయాలి

ఏటూరునాగారం, మార్చి 15 : విద్యాభివృద్ధిపై ఉపాధ్యాయ సంఘాల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాను రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు కోరారు. శుక్రవారం పీవోను వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, విద్యా విధానంపై సంఘం ప్రతినిధులతో కొద్దిసేపు చర్చించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లబోయిన కోటయ్య, జబ్బ రవి పాల్గొన్నారు.

వైద్యశాలలో ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగుల టర్మినేట్

ఏటూరునాగారం, మార్చి 15 : సామాజిక వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న భాస్కర్‌తో పాటు సస్పెన్షన్‌లో ఉన్న న్యూట్రీషనిస్టు సాహితి చందనను కూడా టర్మినేట్ చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ అయినట్లు వైద్యశాల సూపరిండెంటెంట్ సురేశ్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. వైద్యశాలలో 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై ల్యాబ్ టెక్నీషియన్‌గా భాస్కర్‌ను టర్మినేట్ చేస్తున్నట్లుగా డీసీహెచ్‌ఎస్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే న్యూట్రిషనిస్టుగా కాంట్రాక్టు పద్ధతిన నియామకమై ములుగు ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న సాహితీ చందన రెండు నెలల క్రితం సస్పెండ్ అయ్యారు. సస్పెన్షన్‌లో ఉన్న ఆమెను కూడా టర్మినేట్ చేస్తూ డీఎంహెచ్‌వో నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు.

ధర్నా చేస్తున్న శాంతినగర్ దళితకాలనీ మహిళలు

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

కృష్ణకాలనీ, మార్చి 15 : తాగునీటి కోసం భూపాలపల్లి మున్సిపాలిటీ 20వ వార్డు శాంతినగర్ దళితకాలనీ మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో రోడ్డెపైకి వచ్చి నిరసన చేపట్టారు. నాలుగు రోజులకొకసారి కూడా తాగునీరందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైప్‌లైన్ల ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని, మున్సిపల్ అధికారులు నాలుగు రోజులకొకసారి 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే సరఫరా చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయమై నెల రోజులుగా అధికారులకు మొరపెట్టుకున్నా చూసిచూడనట్లువ్యవహరిస్తున్నారు. దళితుల మనే చిన్నచూపుతో విన్నపాలు పట్టించుకోవడం లేదన్నారు. దళిత పక్షపాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు.

15 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషయం

భూపాలపల్లి రూరల్, మార్చి 15 : భూపాలపల్లి మండలంలోని మల్లంపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు, డీసీఎం ఢీ కొన్న ఘటనలో 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాళేశ్వరం నుంచి పరకాలకు వెళ్తున్న బస్సును అతి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీకొంది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి తరలించగా డాక్టర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో చికిత్స చేస్తున్నారు. గాయపడిన వారిలో సమ్మక్క, లావణ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ములుగు అభివృద్ధిలో ముందుంటా

ములుగురూరల్, మార్చి15 : ములుగు పట్టణ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో రూ.22లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ఆమె ప్రారంభించారు. ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జానమ్మ, నాయకులు గడ్డమీది భాస్కర్, తక్కళ్లపల్లి రామారావు, చింత రాజు, సీహెచ్ చిన్న రాజు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

వెంకటాపూర మార్చి 15 : మండలకేంద్రంతో పాటు, నర్సాపూర్, లక్ష్మీదేవిపేట గ్రామాల్లో శుక్రవారం పశువులకు డాక్టర్ నటరాజ్, డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో గాలికుంటూ టీకాలు వేశారు. 104 ఆవులు, ఎద్దులు, 82 గేదెలకు టీకాలు వేసినట్లు చెప్పారు. నేటి నుంచి ఏప్రిల్ 13 వరకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ సర్జలత పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

మహదేవపూర్, మార్చి 15 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలను అందించడంతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని ప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రసాద్

తునికాకు ప్రూనింగ్ చేపట్టాలి

ఏటూరునాగారం, మార్చి 15 : తునికాకు ప్రూనింగ్ వెంటనే చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి కోరారు. సీపీఎం జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో 194 తునికాకు యూనిట్లకు 97 యూనిట్లకు మాత్రమే ఇప్పటి వరకు టెండర్లు నిర్వహించారన్నారు. టెండర్లు పూర్తయిన చోట ఆకు తెంపేందుకు ప్రూనింగ్ చేయాలని కోరారు. టెండర్లు నిర్వహించని యూనిట్లలో ప్రభుత్వమే ఆకు సేకరణ చేపట్టాలన్నారు. 50 ఆకుల కట్టకు నాలుగు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు బోనస్ రూ. 200 కోట్లు విడుదలైనప్పటికీ గ్రామాల్లో కూలీలకు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే చెల్లించకపోతే కూలీలతో ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఆపార్టీ నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, బీ రెడ్డి సాంబశివ, రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్ఆర్‌బీ నియామక పరీక్షలకు ఉచిత శిక్షణ

ఏటూరునాగారం, మార్చి 15 : రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా చేపట్టే నియామకాలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పీఈటీసీ ప్రిన్సిపాల్ శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అసిస్టెంట్ లోకో పైలెట్ నియామక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ పీఈటీసీ ఉచిత శిక్షణ అందిచనున్నట్లు చెప్పారు. ఈనెల 15నుంచి 25వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలని కోరారు. అభ్యర్థులను మెరిట్, రిజర్వేషన్ ప్